కథ

# అబెల్లం

— చంపక్

అతని ఒడిలో ఆమె గోముగా అంది "మదన్! నన్ను చూసుకోడానికి రేవు పెళ్లివారు వస్తున్నారు!"

"కంగ్రాట్స్! నేను కూడా వచ్చి— నువ్వు చాలా మంచి పిల్లవు! చాలా అనుభవం ఉంది— అని చెబుతాలే"

"ఛీ పాడు!" అంటూ చటుక్కున లేచి కూర్చుంది మల్లిక. అంతలోనే గంభీరంగా మారిపోయి "నువ్వు లేకుండా జీవించలేను మదన్" అంది దీనంగా.

"తొమ్మిది!"

అడుగడుగో, అల్లదుగో— అభినవ నారీ మన్మథుడు!


ఇదిగిదిగో, ఇల్లిదిగో— ఇతిహాస వన మల్లిక!!

నారీ మన్మథుని చూపు వన మల్లిక మీద పడకుండా ఉంటుందా?

పడింది!!

అందుకే— సిటీ బస్సులో, వాళ్లే! పార్కుల్లో వాళ్లే! బీచ్‌లోనూ వాళ్లే!

ఆ నారీ మన్మథుని పేరు— మదన్. ఆ వన మల్లిక పేరు— అనవసరం!



"ఏమిటి?"

"అలా అన్న వాళ్లలో నువ్వు తొమ్మిదవ వాడివి! మిగిలిన ఎనిమిది మందీ చక్కగా పెళ్లి చేసుకొని హాయిగా ఉన్నారు తెలుసా?"

"యూ చీట్! యూ రాస్కెల్!"

"థాంక్యూ"

** ** **

"నన్‌టా! నా కడుపున చెడ బుట్టావురా!"

"సారీ, డాడీ! నేను మమ్మీ కడుపులో పుట్టాను!"

"అఘోరించావ్! ఇప్పుడే చెబుతున్నా! విను! నువ్వా వెధవ తిరుగుళ్ళు మానేసి నేను చూపించిన పిల్లను చేసుకున్నావా, సరే. లేకుంటే ఆస్తిలో చిల్లిగవ్వ కూడా యివ్వను"

"నీదే ఆలస్యం డాడీ! పెళ్లికి నేను రెడీ!"

** ** **

శోభనం గదిలో మల్లెపూల మధ్య- శేషతల్పం మీద- మహాలక్ష్మి ఎదురు చూస్తున్న సినిమా మహా విష్ణువు పోజులో- మదన్!

తలుపు కిర్రు...గాజుల గలగల...స్త్రీల కిలకిలలూ...వచ్చేస్తోంది మంజుల వచ్చేస్తోంది...పాల నురగ లాంటి చీరలో...పాల గ్లాసుతో...

చటుక్కున కళ్లు మూసుకొని అటు తిరిగాడు మదన్.

వయ్యారంగా హంసలా నడిచి వస్తుంది కొత్త పెళ్లి కూతురు! అటు తిరిగి పడుకున్న భర్తని లేపడం ఎలా? లేపితే ఏం అనుకుంటాడో- అని సిగ్గుపడుతూ, భయపడుతూ, అడుగులో అడుగు వేసుకొంటూ మంచంని సమీపిస్తుంది. మెత్తగా, సుతి మెత్తగా భుజం మీద చెయ్యి వేస్తుంది- అని ఎదురు చూస్తున్నాడు మదన్.

ఐదు నిమిషాలు గడిచినా భుజం మీద చెయ్యి పడలేదు.

పిచ్చి పిల్ల! తలుపు దగ్గరే ఉండి పోయింది కాబోలు!

అటువైపు దొంగచూపు చూశాడు. మంజుల నిశ్చలంగా కుర్చీలో కూర్చుని ఏదో చదువుకుంటోంది. వాత్సాయన కామ సూత్రాలు కాబోలు! "ఏం పుస్తకం అది?" మృదువుగా అడిగాడు.

"జనరల్ నాలెజ్"

పైన తిరుగుతున్న ఫ్యాన్ నెత్తిన పడినట్టు అదిరిపోయాడు మదన్.

"ఇప్పుడా ఆ పుస్తక పఠనం?" అన్నాడు నీరసంగా. శోభనం రోజున జనరల్ నాలెజ్! ఓర్నాయనోయ్!

"నేనంతా టైమ్ టేబుల్ ప్రకారం చేస్తానండి. రాత్రి పది వరకు చదువు. ఆ తర్వాతే..."అంది తియ్యగా.

"ఆ తర్వాత?" కొంటెగా అడిగాడు.

"నిద్ర!"

"ఈరోజు కూడానా?"

చిన్నగా నవ్వింది. టక్కున లైట్ ఆర్పేశాడు మదన్.

** ** **

కొత్తగా ఉద్యోగంలో చేరి, కొత్త ఊరిలో కొత్త కాపురం పెట్టేక గాని భార్య టైమ్ టేబుల్ మహత్యం పూర్తిగా అర్థం కాలేదు అతనికి.

ఉదయం ఐదున్నరకే లేవడం, ఆరులోగా కాల కృత్యాలు, ఆరూ ఐదుకి ప్రకృతి ఆరాధన- అనగా ఉదయిస్తున్న సూర్య బింబాన్ని, వికసిస్తున్న పుష్పాల్ని చూస్తూ తన్మయత్వం చెందుట- ఆరుపావుకి పూజ, ఆరున్నరకి కాఫీ, ఏడున్నరకి టిఫిన్ విత్ టీ, తర్వాత కుర్చీలో నిటారుగా కూర్చుని పుస్తక లేదా పేపరు పఠనం, తొమ్మిదిన్నరకు మళ్లీ టీ, పదికి భర్తని ఆఫీసుకి తోలుట, ఇలా రాత్రి బెడ్‌రూం వరకూ టైమ్ టేబులే!

ఓర్నాయనోయ్, ఓర్నాయనోయ్- అని ఝుడిసిపోయినా, కొత్త కాపురం కదాని తమాయించుకున్నాడు మదన్.

పాపం, మంజుల మాత్రం ఏం చేయగలదు? ఆమె తాతగారు స్వాతంత్ర్య పోరాట యోధుడు. తండ్రి మిలటరీ రిటైర్డు. అన్నయ్య ఎయిర్ ఫోర్స్‌లో పని చేస్తున్నాడు. ఆ కుటుంబ రక్తంలో క్రమ శిక్షణ; నరనరాల్లో టైమ్ టేబుల్స్ పెనవేసుకుపోయాయి.

మదన్ అసలే- కలర్ కనిపిస్తే చాలు కళ కళలాడిపోయే నారీ మన్మథుడు! పువ్వు కనిపిస్తే చాలు, వాలిపోయే తుమ్మెద. వివాహం అయాక అవన్నీ కట్టిపెట్టి భార్య తోడిదే లోకం అనుకున్నాడు. కానీ ఆ భార్యామణికి టైమ్‌టేబుల్ పిచ్చి. సెక్స్ అంటే అసహ్యం! ఎలా మరి?

"నీ రక్తంలో గడియారాలు పరిగెడుతున్నాయేమో గాని నా రక్తంలోమరి వాత్సాయనుడు జాగింగ్ చేస్తున్నాడు. ఎక్కడైనా టైమ్ టేబుల్ గాని బెడ్ రూంలో మాత్రం టైమ్ ఉండదు; టేబులూ ఉండదు! ఉండేదంతా మంచమే!" అన్నాడొకసారి మదన్.

"ఛీ, పోకిరి మాటలాడకండి! పెళ్లి కాకముందు మీరెన్ని వేషాలేసినా సరిపోయింది కాని ఇప్పుడు వీల్లేదు. నేను మిమ్మల్ని సరిచేసి క్రమ శిక్షణ గల భారత పౌరునిగా తీర్చి దిద్దుతాను. భారతనారి ప్రథమ కర్తవ్యం, భర్తని సంస్కరించుకోవడమే కదా" అంది అర్థ నిమిలిత నేత్రాలతో మంజుల!

ఓర్నాయనోయ్! ఓరి దేవుడోయ్ అని పారిపోయాడు మదన్.

మదన్ రుచులెరిగిన రసరాజు. ఆఫీసుకి వెళ్లేముందు, వచ్చేక, మధ్య మధ్య, షడ్రుచుల విందులు కావాలి అతనికి. కాని అతనికి దక్కేది ఎప్పుడూ ఒకేరకం- మిరపకాయ బజ్జీ! అదీ అర్ధరాత్రి దాకా ఎదురుచూస్తే.

శ్రావ్యంగా గొంతెత్తి పాడుతూ పూజ చేయడం ఆమె అలవాటు.

"....కుచోన్నతే, కుంకుమ రాగ శోణే.."

"ఆగాగు! ఆ ముక్కకి అర్థం చెప్తా?" అంటూ పూజ గదిలో దూరాడు మదన్. ఓస్, అది తెలియదా అన్నట్లు చూసి, ఏదో చెప్పబోయి ఆగిపోయింది ఆమె.

"చూశావా! సంస్కృతంలో అయితే భక్తి! తెలుగులో అయితే బూతు!"

వెక్కిరించాడు అతగాడు. "తప్పు, తప్పు కళ్లు పోతాయి?" అని లెంపలు వేసుకుందామె.

ఆరు నెలలు ఆమె భక్తిని, జడత్వాన్నీ భరించాడు మదన్- ఓపికగా.

చివరకు- చిర్రు బుర్రులు, చిరు కోపాలూ, సంఘర్షణలూ అయాక- ఆనె చెంప ఛెళ్ళు మనిపించి ఎగిరిపోయాడు. ఏ సీతాకోక చిలక గూటిలో చిక్కుకున్నాడో గాని యింక యింటికి రానే లేదు.

మదన్ పురుష అహంకారాన్ని, చిత్త కార్తి

## ప్రీతిజింతా తమ్ముడి రంగ ప్రవేశం

కుటుంబంలో ఎవరో ఒకరు ఏదో రకంగా సినిమా రంగ ప్రవేశం చేసారంటే చాలు ఇక వారి తరవున సరదా ఉన్న వాళ్ళంతా పెద్ద పొడిచేసే వాళ్లలాగా సినిమాల్లోకి దూరిపోతున్నారు. ఆ వరసలో నిన్న కాక మొన్న సినిమాల్లో ప్రవేశించిన ప్రీతిజింతా తన తమ్ముడు మనీష్ జింతాని అందరికీ పరిచయాలు చేస్తోంది.





## రాశి ఊకదంపుడు

ఎంతసేపూ మిగిలిన హీరోయిన్‌ల అందచందాల గురించి వ్రాస్తూ నా విషయానికొచ్చేసరికి ఎత్తులూ, బరువులూ అంటూ వ్రాస్తారే అని చిరుకోపం ప్రదర్శిస్తోంది. హీరోయిన్ రాశి, అందాలతో పాటు నటనని కూడా నా రాబోయే సినిమాలు 'స్వప్నలోకం', 'హరిశ్చంద్ర' లాంటి సినిమాలు చూసి అప్పుడు చెప్పండి అంటోంది.

గుణాన్ని తిట్టుకుంటూ కూర్చుంది మంజుల ఒక వారం రోజుల పాటు. రెండోవారం తనని తానే తిట్టుకుంది. మూడోవారం అత్తామామా వచ్చి ఆమెనే తిట్టిపోయారు. నాలుగోవారం అమ్మా నాన్నా వచ్చి ఆమెనే తిట్టి, డోస్ చాలదని కాబోలు ఆ యింట్లోనే తిష్టించి తడవకు ఒక గంట చొప్పున రోజుకు ఆరుసార్లు హితబోధ వాయించారు.

"మనం భక్తితో రోజూ పూజించే దేవతల నాని వరసలు ఆలోచించి చూడు. పురాణాల నిండా సెక్స్, సెక్స్! మానవమాత్రులం మనం ఎంత!" అని అమ్మ గంట వాయించగా–

"గత వారం రోజులుగా మీ తాతగారు నా కలలో కనిపిస్తున్నారమ్మా! నీ గురించి దిగులు పడుతూ సగం అయిపోయారు, క్రమశిక్షణ అనే ఉక్కు చట్రాన్ని కాస్త లూజు చేసుకోమని ప్రత్యేకంగా నీకు చెప్పమన్నారమ్మా!" అని తండ్రి తబలా వాయించాడు.

ఆయన తిని పడుకోకుండా ఊరంతా తిరిగి అల్లుడి గుట్టు మట్టులన్నీ గుప్పిట్లో పెట్టుకొచ్చి మంజులకు రామకీర్తన వినిపించేవాడు.

ఒకరోజు ఒక అమ్మాయిని చూపించి "అదిగో ఆ తాటకి యింట్లోనే మనవాడు తిష్టించాడు" అంటూ అడ్రస్ కూడా చెప్పాడు.

కాస్త నల్లగా, ఊచలాగ సన్నగా పొడుగ్గా ఉన్న ఆ అమ్మాయి పేరు చంద్రిక. సినిమా హీరోయిన్ లాగ కాదు కదా ఎక్స్‌ట్రాలాగ అయినా లేదు. నాకు లేనిది దానికి అదనంగా ఏమున్నాయని ఆశ్చర్యపోయింది మంజుల.

అమ్మా, నాన్న స్విచ్‌లు నొక్కగా, నొక్కగా చివరకు మంజుల మస్తిష్కంలో జ్ఞానోదయం బాపతు బల్బు తక్కున వెలిగి టైమ్ టేబుల్ చింపి పారేసింది.

** ** **

కాంపౌండ్ గేటు తెరిచి నెమ్మదిగా లోనికి వెళ్లి కాలింగ్ బెల్ నొక్కింది మంజుల. కాని కరెంట్ లేదు. నిశ్శబ్దంగా తలుపు నెట్టింది. గడియ వేసి లేకపోవడంతో తలుపు తెరుచుకుంది. డ్రాయింగ్ రూంలో ఎవరూ లేకపోవడంతో నిశ్శబ్దంగా కిటికీ వద్ద కెళ్ళి తొంగి చూసింది.

అంతే!

షాక్ తిన్నట్టు చటుక్కున తప్పుకొని కళ్ళు మూసుకొని గోడకి అంటుకు పోయింది. లోపల ఛీ...యాక్!

హృదయాన్ని అదుముకుంటూ, ఉద్వేగాన్ని అణచుకుంటూ దొంగ పిల్లిలాగ మళ్లీ తొంగి చూసింది– కిటికీ లోంచి.

మదన్ మంచం మీద వెల్లకిలా ఉన్నాడు. అతని పొట్ట మీద చంద్రిక కూర్చుని ఉంది– నగ్నంగా! అతని చేతులు– ఆమె చెక్కిళ్లపై, నగ్న భుజాలపై, ఛాతీ చుట్టూ మసాజ్ చేస్తున్నట్టు కదులుతున్నాయి. చిన్న పిల్లాడు బిగుతుగా ఉన్న బెలూన్‌లను టప టప కొట్టి వినోదిస్తున్నట్టు మదన్ ఆమె ఎద సంపదను టప టప దరువు వేస్తూ, తమకంగా తలఎత్తి నోటితో అందుకోబోయాడు. ఆమె చటుక్కున ఛాతిని వెనక్కి లాక్కొని కిలకిలా నవ్వింది!

ఛీ! యాక్! అనుకుంటూ కళ్ళు మూసుకుంది మంజుల.

కానీ, ఎంతోసేపు అలా ఉండలేక పోయింది. నక్కి నక్కి కిటికీ లోంచి చూడడం మొదలు పెట్టింది.

కానీ– విచిత్రంగా– "ఛీ! యాక్!" అనిపించలేదు ఆమెకిప్పుడు. అమ్మతో ఆడుకుంటున్న చంటిబిడ్డలా కనిపిస్తున్నాడు మదన్ ఆమె కళ్లకి! చంద్రిక ముఖంలో మాతృత్వపు కాంతి లాంటిదేదో కనిపిస్తోంది. ఆ అర్థ నిమిలిత నేత్రాలో వెలుగ వెల్లునై ప్రవహిస్తోంది. అది కామం కాదు, ఏదో దివ్య మోహన లాలిత్యం.

హటాత్తుగా– కిటికీ లోంచి తొంగి చూస్తున్న మంజులను గమనించిన చంద్రిక, చటుక్కు మంచం దిగి చీర చుట్టబెట్టుకుంది. మదన్ లేచి కిటికీ వైపు చూశాడు. దుస్తులు ధరించి బయట కొచ్చి "టైమ్ టేబుల్ ప్రకారం నువ్విప్పుడు పుస్తక పఠనంలో ఉండాలి కదా. మరి ఇలా వచ్చావేమిటి?" అంటూ జంకూ గొంకూ లేకుండా భార్యను పలకరించి చిన్నగా నవ్వేసి బయటకు వెళ్లిపోయాడు ఘనకార్యం చేసిన వాడిలా.

ఏం చేయాలో తోచక నిలబడి పోయిన మంజులను లోనికి తీసుకువెళ్లింది చంద్రిక. "ఇంక మీరు నన్ను దులిపేయవచ్చు. నేను సిద్ధం" అంది నవ్వుతూ.

ఆ నవ్వులో ఏదో ఆకర్షణ. ఆ తీరులో ఏదో ఆత్మీయతా కనిపించి, తిట్టాలని వచ్చిన మంజుల నోరు మెదపలేకపోయింది.

ఆమె మాట్లాడక పోయేసరికి చిన్నగా నవ్వుకొని, ఆమెను కుర్చీలో కూర్చుండబెట్టి తనే చెప్పడం ప్రారంభించింది చంద్రిక.

"మనిషికి కోపం, తాపం. దాహం, ఆకలి లాంటిదే సెక్స్ కూడా. ఆకలేస్తోంది అని చెప్పడానికి సిగ్గుపడం. కోపం ప్రదర్శించడానికి సిగ్గుపడం. కాని సెక్స్ విషయం వచ్చేసరికి– దాని గురించి మాట్లాడమే అగౌరవం! ప్రదర్శించడం నిషిద్ధం! కోపాన్ని అణచి పెట్టుకుంటే మనిషికి పిచ్చెక్కుతుంది. కోపంతో ఎగిరెగిరి పడిన తర్వాత మనసు తేలిక పడుతుంది. సెక్స్ విషయమూ అంతే. బెడ్‌రూం నాలుగు గోడల రహస్యంలో సంకోచాలు మాని విజృంభించడం మంచి అలవాటు. అదే జీవన సాఫల్యం. జీవితాంతం తమ కోరికలను అణగ దొక్కుకునే వారు– మూర్ఛ రోగులైనా అవుతారు, పిచ్చివాళ్లైనా అయిపోతారు. అనుభూతుల్ని అమ్ముకునే వెలయాలినైనా, నేను మనసున్న దాన్ని! మంచి దాన్ని! మదన్‌ని మళ్లీ మా యింటికి రానివ్వను. సరేనా? కానీ నీవు మారకపోతే మదన్ ఇంకొకరి ఒళ్లో వాలుతాడు. అప్పుడతడ్ని రక్షించడం నీ తరం కాదు" అంటూ కిచెన్ లోకి వెళ్లింది చంద్రిక–

టీ చేయడానికి.

ఎప్పుడు వచ్చాడో– మదన్ లోనికి వచ్చి తన వంతు వాయింపు మొదలు పెట్టాడు. "పెళ్లాం బెల్లం లాగ ఉండాలని కోరుకుంటాడు ప్రతి మగాడూ. కనీసం అల్లం, బెల్లం కలిసిన మురబ్బా లాగనైనా ఉండాలి పెళ్లాం. అంతేకాని కేవలం అల్లం లాగుండిపోతే ప్రతి మొగుడూ బెల్లాన్ని వెదుక్కుంటూ పారిపోవడానికే ప్రయత్నిస్తాడు".

"అల్లం లాగే ఉండిపోతావో, బెల్లంగా మారుతావో నీ యిష్టం" టీ తెచ్చి యిస్తూ అంది చంద్రిక.

దీర్ఘంగా ఆలోచిస్తూ టీ తాగి– "ఇకపై అబెల్లంగా మారిపోతా" అంది మంజుల.

"అబెల్లం? అంటే..."

"అల్లం + బెల్లం = అబెల్లం!"